## మంత్రాలయ పీఠాధిపతికి
## ఆహ్వానం పలికిన దేవాలయ చైర్మెన్..

**మల్దకల్,నవంబర్16ప్రభాతవార్త:** ఈనెల 28నుండి ప్రారంభమయ్యే మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలకు మంత్రాలయ శ్రీ రావేంద్ర స్వామి పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర స్వామి ని ఆహ్వానం పలుకుతూ దేవాలయ చైర్మెన్ ప్రహల్లాద రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన స్వామిజీ బ్రహ్మోత్స వాలకు వస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వామిజీ దేవాల య చైర్మెన్ తదితరులకు ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అరవిందరావు, మధుసూదనాచారి, తదితరులు పాల్గొన్నారు.


స్వామిజీ స్వాగతం పలుకుతున్న దేవాలయ చైర్మెన్

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట

## రాజపేట లో గ్రామ సభ
## నిర్వహించిన ఎంఆర్ఓ రాజేందర్‌గౌడ్..

**వనపర్తి రూరల్,నవంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి మండల పరిధి లోని రాజపేట గ్రామంలో పోడు భూముల గురించి వనపర్తి ఎంఆర్ ఓ రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వనపర్తి ఎఫ్‌బీఓ విజయ్ కుమార్, గ్రామ ఇన్చార్జ్ ఎంపీఓ రవీంద్రబాబు, గ్రామ కార్యదర్శి స్వేత, గ్రామ సర్పంచ్ జ్యోతి మాధవ రెడ్డి, గ్రామ ఎఫ్ఆర్ఓ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


గ్రామ సభకు హాజరైన రాజేపట గ్రామస్థులు

## ప్రతి దళిత కుటుంబానికి
## ప్రధాని సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తాం..
### ఎస్సీ మోర్చ జిల్లా ఇంచార్జ్ విజయ్ కుమార్


సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**వనపర్తి టౌన్,నవంబర్ 16 ప్రభాతవార్త:** బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఆగుపోగు కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్సీ మోర్చ ఇన్చార్జ్ విజయ్ కుమార్ బస్తి సంపర్క్ అభియాన్ కరపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75సంవత్సరాల సందర్భంగా దేశంలోని 75వేల గ్రామాల్లో బస్తి సంపర్క అభియాన్ కార్యక్రమం ద్వారా చైతన్యపరచాలని, దళితులకు దగ్గరవుతూ బీజేపీ ని బలోపేతం చేయాలని నరేంద్ర మోదీ చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్రమోదీ పిలుపుమేరకు బీజేపీ జాతీయ దళిత మోర్చ అధ్యక్షుడు లాలాసింగ్, రాష్ట్ర దళిత మోర్చ అధ్యక్షుడు కొప్పు భాష పిలుపుమేరకు వనపర్తి జిల్లాలోని ప్రతి మండలం ప్రతి గ్రామంలో దళిత కుటుంబాన్ని కలిసి నరేంద్రమోదీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రామాలు వివరించి వారిని చైతన్యపరిచే విధంగా కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్దన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయిరాం, జిల్లా కో ఇన్చార్జ్ ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి గొర్లబాబు రావు, జిల్లా కార్యదర్శి ముప్పూరు చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ద్వారపోగు సుబ్రమణ్యం, మధు, శివకాశి, మొగులన్న, తిరుపతయ్య, రాము, రణధీర్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ఐ నాణ్యత ప్రమాణాలను
## బీఎస్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు..

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** వినియోగదారులు వినియోగదారుల సాధికారితా సాధనం (బీఐఎస్) యాప్ ద్వారా వస్తువుల ఐఎస్ఐ నాణ్యత ప్రమాణాలను తెలుసుకోవచ్చునని బ్యూరో ఆఫ్ ఇండియాన్ స్టాండార్డ్ బీఐఎస్ డైరెక్టర్ కెవి రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు తమ మొబైల్‌లో ప్లే స్టోర్ ద్వారా బీఐఎస్ కేర్ యాప్ ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని ఈ యాప్ సహాయంతో ఐఎస్ఐ మార్కు ఉన్న ఉత్పత్తి యొక్క ప్రామాణికతను తనిఖీ చేసుకోవడంతో పాటు వారి లైసెన్సు గడువు, లైసెన్సు దారుని విరాలు తెలుసుకోవచ్చని అన్నారు. తద్వారా మనం కొంటున్న వస్తువుకు ఐఎస్ఐ మార్కు తగిన ప్రామాణికం ద్వారానే పొందారా లేదా అనేది తెలుసుకోవచ్చు. బంగారం నగల పై ఉన్న హాల్ మార్క్ గల ఆభరణాల ప్రామాణికతను ఈ యాప్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చని అన్నారు. ఏదైనా ఉత్పత్తి నాణ్యత లోపం లేదా ఐఎస్ఐ చిహ్నం దుర్వినియోగం గురించి యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మొబైల్ లో ఈ చిన్న యాప్ ను డౌన్‌లోడ్ చేసుకొని తమతో పాటు ఇతర వినియోగదారులు మోసపోకుండా కాపాడవచ్చని కోరారు.

## రేపు వనపర్తి జిల్లాకు
## కేంద్ర మంత్రి మహేంద్రనాథ్ పాండే రాక..
### బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.రాజవర్దన్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్దన్ రెడ్డి

**వనపర్తి టౌన్,నవంబర్ 16 ప్రభాతవార్త:** బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్లమెంట్ ప్రవాసీ యోజన సన్నాహక సమేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్దన్ రెడ్డి, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్ ప్రవాసీ యోజన భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని తెలిపారు. ఉదయం 10.30గంటలకు మొదటి సారి ఓటు వేయానున్న యువ ఓటర్ల సమ్మేళనం ఉంటుందని, దేశంలో పరిస్థితులను గురించి కేంద్రమంత్రి మహేంద్రనాథ్ పాండే మొదటిసారి ఓటు వేయనున్న యువకులకు తెలియజేస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 12గంటలకు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కోర్ కమిటీ సమావేశం తదనంతరం పార్లమెంట్ పరిధిలోని జిల్లా పదాధికారులు, అన్ని మండలాల అధ్యక్షులతో సమావేశం కేంద్ర మంత్రి తీసుకోనున్నారని పార్లమెంట్ పరిధిలోని మొదటిసారి ఓటు వేయు యువకులను పెద్దఎత్తున సమ్మేలనానికి హాజరయ్యే విధంగా ప్రయత్నించాలని పార్లమెంట్ పరిధిలోని అందరూ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, జిల్లా ప్రదాన కార్యదర్శి కె.మాధవ రెడ్డి,ఎ.రామన్ గౌడ్, కేతూరి బుడ్డన్న, మండల అధ్యక్షుడు అరవిందరెడ్డి, వెంకటస్వామి, బాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ భారతీయ జనతా పార్టీ
## నియోజకవర్గ కన్వీనర్‌గా కర్నెస్వామి ఎన్నిక..
### పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేస్తా..

**మక్తల్,నవంబర్ 16 ప్రభాతవార్త:** మక్తల్ బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గా కర్నెస్వామిని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ తరుపున రాష్ట్ర నాయకులు కొండయ్య, నాయకులు కె.స్వామి ని సన్మానించారు. ఈ సందర్భంగా కె.స్వామి మాట్లాడుతూ తనకు నియోజకవర్గ కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కొండయ్య, జలంధర్ రెడ్డి, భాస్కర్, నియోజకవర్గ, మండల స్థాయి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాద్యతను సక్రమంగా వినియోగించి మక్తల్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు గెలుపుకు కృషి చేస్తానని తెలిపారు.


కన్వీనర్ కర్నె స్వామి

## రూటు మార్చిన... ఆర్టీసీ బస్సు..!



## ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు,ఉద్యోగులు..

**ఇటిక్యాల,నవంబర్ 16 ప్రభాతవార్త:** రెండు రోజులుగా గద్వాల ఆర్టీసీ డిపో నుండి వావిలాల శాంతినగర్ కు వెళ్లే ఆర్టీసీ బస్సు రూటు మార్చి తిరగడంతో ఉద్యోగులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి రోజు ఉదయం 7.45 గంటలకు వావిలా-శాంతినగర్ ఆర్టీసీ బస్సు గద్వాల్ ఆర్టీసీ డిపో నుండి బయలుదేరి ఎర్రవల్లి చౌరస్తా మీదుగా ఇటిక్యాల, ఉదండాపూర్, సాతర్ల, వావిలాల, యాపదిన్నె మీదుగా శాంతినగర్ కు చేరుకుంటుంది. పై గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రాయాణికులు ఈ ఆర్టీసీ బస్సు పై ప్రయాణిస్తుండగా సకాలంలో గ్రామాలకు చేరుకునేవారు. కానీ రెండు రోజులుగా వావిలాల, శాంతినగర్ కు వెళ్లే ఆర్టీసీ బస్సు రూటు మార్చి తిప్పడంతో ఉదండాపురం, సాతర్ల వావిలాల కు వెళ్లే ఉద్యోగులు ప్రయాణికులు అవస్థలు పడుతుండగా సమయానికి గమ్యం చేరుకోలేకపోతున్నామని వారు ఆందోళన చెందుతున్నారు. కానీ ఆర్టీసీ అధికారులు రూటు మార్చి తిప్పడంతో ప్రతి రోజు ఉదయం ఆర్టీసీ డిపో నుండి ఉదయం 7.45 గంటలకు బయలుదేరి ఎర్రవల్లి చౌరస్తా మీదుగా ఇటిక్యాల మండల కేంద్రానికి చేరుకొని తిరిగి మళ్లీ వచ్చిన దారిలోనే మళ్లీ ఎర్రవల్లి చౌరస్తాకు చేరుకొని తిరిగి అక్కడ నుండి ఇటిక్యాల మీదుగా పై గ్రామాలకు ఆర్టీసీ బస్సు ప్రయాణిస్తుండగా గద్వాల నుండి ఆర్టీసీ బస్సులో ఉదండాపురం, సాతర్ల, వావిలాల, యాపదిన్నె, వెంకటాపురం, గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు ఇటిక్యాల బస్‌స్టాప్ లో దిగి గంటల పాటు బస్సు ఎర్రవల్లి పోయి వచ్చేవరకు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, ఉద్యోగులు వాపోతేపాకపనే. ఎన్నో సంవత్సరాలుగా ఈ దారి గుండా వెళ్లే ఆర్టీసీ బస్సు గద్వాల నుండి ఉదయం బయలుదేరి ఎర్రవల్లి చౌరస్తా, ఇటిక్యాల మీదుగా శాంతినగర్ కు వెళ్లి వచ్చేది. ఈ సమయంలో ప్రయాణికులు, ఉద్యోగులు సకాలంలో గమ్యం చేరుకునే వారు. కానీ ఆర్టీసీ అధికారులు రూటు మార్చి వావిలాల శాంతిగనర్ ఆర్టీసీ బస్సును తిప్పడం వలన ఎంతోమంది ప్రయాణికులు అవస్థలు పడుతున్నారని యధావిధిగా ఎప్పటిలాగా ఆర్టీసీ బస్సును నడపాలని ఆర్టీసీ ఉన్నతాధికారులను ప్రయాణికులు వేడుకుంటున్నారు.

## సీఎం కేసీఆర్ పాలన... సుపరిపాలన...

### -భైరాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎంపీ, ఎమ్మెల్యే భూమి పూజ

**వెల్దండ, నవంబర్ 16, ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ రాష్ట్రంలో కనివినీ ఎరుగుని పథకాలు ప్రవేశ పెట్టి దిగ్విజయంగా అమలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారని ఎంపీ పోతుగంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. వెల్దండ మండలం భైరాపూర్ గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులు, ఎంపీ నిధులతో రూ.10 లక్షలతో ఎల్లమ్మ దేవాలయం, రూ.10లక్షలతో కమ్యూనిటీ హాల్, రూ.40లక్షలతో భైరాపూర్ నుంచి చారకొండ మండలం తుర్క లపల్లి గ్రామం వరకు మెటల్ రోడ్డు పనులకు ఎంపీ పోతు గంటి రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు భూమి పూజ చేసి పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబే ద్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ అద్భుతమైన పాలన కొనసాగి స్తున్నారని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని వారు ఆరోపించారు. దేశంలో ప్రధాని ఒక గుజరాత్ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తున్నారే తప్ప మిగతా రాష్ట్రా లకు మొండి చేయి చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్ర మంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, వెల్దండ మండ ల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, భైరాపూర్ గ్రామ సర్పంచ్ దార్లకుమార్, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, జెడ్పీటీసీ విజితారెడ్డి, వైస్ ఎంపీపీ శాంతి, మాజీ ఎంపీపీ జయప్రకాష్, ఉప సర్పంచ్ రమేగౌడ్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ భాస్కర్‌రావు, యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్యయాదవ్,ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య, నాయకులు నర్సింహ్మతో పాటు తదితరులు ఉన్నారు.


సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

## దళితబంధుతో... దళితుల జీవితాల్లో వెలుగులు:ఎమ్మెల్యే

**కల్వకుర్తి, నవంబర్ 16,ప్రభాతవార్త:**దళితబంధు ద్వారా దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. బుధవారం చారకొండ మండలం శేరి అప్పారెడ్డిపల్లి, చంద్రాయన్‌పల్లి గ్రామాలకు సంబం ధించిన దళితబంధు లబ్ధిదారులకు 45 యూనిట్లను జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద నాలుగు మండలాలు ఎంపిక చేసి ఆ మండలంలోని అర్హులైన అన్ని దళిత కుటుంబాలకు దళితబంధు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. నాలుగు మండలాల్లో నాగర్‌కర్నూల్ జిల్లాలోని చారకొండను ఎంపిక చేసినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన చారకొండ మండలంలోని శేరిఅప్పారెడ్డి, చంద్రాయన్‌పల్లి గ్రామాల్లో 45 మందికి దళితబంధు యూనిట్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చారకొండ సర్పంచ్ విజయేందర్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.


లబ్ధిదారులకు ట్రాక్టర్‌ను జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌తో కలిసి అందజేస్తున్న ఎమ్మెల్యే

## గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లో ఇసుక తరలింపుపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**వంగూరు, నవంబర్ 16, ప్రభాతవార్త:**గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టర్‌ను అందించింది. ట్రాక్టర్‌తో గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వురుగా సేకరించి సెంట్రిగేషన్ షెడ్లకు తరలించి వాటితో నాణ్యమైన ఎరువులను తయారు చేసేందుకు ఉపయోగకరంగా వాడుకోవాలని సూచించింది. గ్రామ పంచాయతీకి ప్రభుత్వ పనులకు ట్రాక్టర్‌ను ఉపయోగించి అభివృద్ధి, ప్రజలకు అవసరమగు పనులను నిర్వహించేందుకు వీలుండేలా ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్‌ను అందిస్తే కొంతమంది సర్పంచ్‌లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తమ స్వంత అవసరాలకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను వాడుకుంటున్నారు. కొంత మంది సర్పంచ్‌లు తమ వ్యవసాయ పనులకు, ఇతర ప్రాంతాల నుంచి వ్యవసాయ సామాగ్రిని తెచ్చుకోవడానికి వాడుకుంటుంటే మరికొంత మంది సర్పంచ్‌లు అక్రమ ఇసుక రవాణా చేస్తూ డబ్బులు సంపాదించుకోవడానికి వాడుకుంటున్నారు. ఇదంత ఒక ఎత్తైతే వంగూరు మండలం ఉల్పర గ్రామానికి చెందిన సర్పంచ్ గ్రామంలో ఆర్అండ్‌బీ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌తో ఇసుక రవాణా చేపట్టి పనులు చేపడుతుండటంతో గ్రామస్తులు స్థానిక మండల పరిషత్ అధికారికి ఫిర్యాదు చేసినప్పటికి ఫలితం లేకపోవడంతో బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ వాహనాన్ని కాంట్రాక్టు, స్వంత పనులకు వాడుకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ వాహనాలు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం ఉపయోగించాల్సి ఉండగా ఆ పనులను ప్రక్కన బెట్టి స్వలాభాల కోసం గ్రామ పంచాయతీ వాహనాలను వాడుకోవడమేమిటని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను స్వలాభాల కోసం వాడుకుంటున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.


గ్రామ పంచాయతీలో ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తున్న దృశ్యం

## వనపర్తి అభివృద్ధికి కృషి చేయండి...
### రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి రెవెన్యూ డివిజన్ అధికారిగా నూతనంగా ఎస్.పద్మావతి బుధవారం బాద్యతలు తీసుకు న్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి సింగిరెడ్డి నిరంజ న్ రెడ్డి ని బుధవారం సాయంత్రం ఆర్డీఓ పద్మావతి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేశారు. మంత్రి మాట్లాడుతూ వనపర్తి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రెవెన్యూ డివిజనల్ అధికారిగా తమ వంతుగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమెకు మంత్రి సూచించారు. ఆర్డీఓ పద్మావతి గతంలో హైదరాబాద్‌లోని టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐ సొసైటీ లో జాయింట్ సెక్రటరీగా పని చేశారు.


మంత్రికి పుష్పగుచ్చం అందజేస్తున్న ఆర్డీఓ పద్మావతి

## బాధిత కుటుంబాలకు
## రూ.2లక్షల ఎల్ఓసీ అందజేసిన మంత్రి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న రేవల్లి మండలం తల్పునూరు గ్రామానికి చెందిన వెం కటస్వామి చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.2ల క్షల ఎల్ఓసీ ని హైద రాబాద్‌లోని మంత్రుల నివాస సముదాయంలో లబ్దిదారునికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు.


ఎల్ఓసీ అందజేస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

## సీతయ్యను అభినందించిన ఎమ్మెల్యే..

**నారాయణపేట ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** మ్యూజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఉత్తమ సేవా పురస్కా రం ఢిల్లీలో ఈ అవార్డు మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ సీఐ సీతయ్య అందుకున్న సందర్భంగా వారిని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినం దించారు. ఇలాంటి ఉత్తమ సేవా పథకాలు మరెన్నో అందుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా సీఐ సీతయ్యను మక్తల్ నియోజకవర్గం తరుపున పెద్దఎత్తున అభినందనలు తెలిపారు.


సీఐ సీతయ్య ను సన్మానిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం

## ప్రత్యామ్నాయం చూపండి..
### మంత్రికి ముస్లిం సంఘాల నాయకుల విజ్ఞప్తి..

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని రోడ్ల విస్తరణలో భాగంగా ఏ మజీద్ కు అనుసంధానంగా ఉన్న నాలుగు దుకాణాలు కోల్పోతున్నందున ఆ షాపుల నిర్వాహకులకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని మంత్రుల నివాసంలో మంత్రి నిరంజన్ రెడ్డిని ముస్లిం సంఘాల నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో మజీద్ ఏ నూర్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ ఖమర్ మియాన్, సర్దార్‌ఖాన్, అసునుద్దీన్, పాష. జోహెబ్, ఆరీఫ్, గులాంఖాదర్ ఖాన్ తదితరులు ఉన్నారు.


మంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తున్న ముస్లిం సంఘాల నాయకులు

## గురుకుల జూనియర్ కళాశాలలో
## జెవల్ పోస్టులకు నేడు ఇంటర్వ్యూలు..

**పెద్దమందడి,నవంబర్ 16 ప్రభాతవార్త:** 2022-23 విద్యా సంవత్సరానికి గాను తెలంగాన గిరిజన సంక్షేమ గురుకుల అఫ్‌గ్రేడెడ్ జూనియర్ కళాశాలలైన వనపర్తి జిల్లా పెద్దమందడి, గద్వాల జిల్లా కేటీదొడ్డి జూనియర్ కళాశాలలో పార్ట్‌టైమ్ జూనియర్ లెక్చరర్ గా 3 పోస్టులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ తిరుపతయ్య తెలిపారు. ఫిజిక్స్, పీజీటీ సోషల్ స్టడీస్, పీజీటీ ఫిజికల్ సైన్సు పోస్టులకు ఇంటర్వ్యూలు ఉంటాయని అర్హులైన అభ్యర్థులు అన్ని అర్హతల ధృవీకరణ పత్రాలు ఒక సెట్ జిరాక్స్ కాపీ తో పాటు కళాశాలలో నేరుగా డెమోకు హాజరుకావాలని ఆయన కోరారు.

## అల్వాల, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో
## పోడు భూముల గ్రామ సభలు..

**పెద్దమందడి,నవంబర్ 16 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్వాల, పామిరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం పోడు భూములను సాగు చేసుకుంటున్న లబ్దిదారుల వివరాలను సేకరించేందుకు అధికారులు గ్రామ సభలను ఏర్పాటు చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి పోడు భూ ములను సాగు చేసుకుంటున్న వారి వివరాలను గ్రామ సభలో చర్చించి వారికి భూ పట్టాలు అం దించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్జలుద్దీన్, సర్పంచులు సువర్ణ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజమహేందర్ రెడ్డి, ఫారెస్టు అధికారులు, తదితరులు ఉన్నారు.


అల్వాలలో గ్రామ సభ నిర్వహిస్తున్న అధికారులు

## ఫోటో ఎక్స్పో పోస్టర్ విడుదల

**కల్వకుర్తి,నవంబర్16, ప్రభాతవార్త:**కల్వకుర్తి డివిజన్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు రంగనేని రవికుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 18,19,20వ తేదీల్లో హైదరాబాద్‌లోని ఎల్బీనగర్‌లో నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను బుధవారం డీఎస్పీ గిరి కుమార్, సీఐ సైదుల చేతుల మీదుగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూ ఫోటో గ్రాఫర్ అభివృద్ధే ధ్యేయంగా ప్రతి ఫోటో గ్రాఫర్ కృషి చేయాలని, ఇలాంటి ఎక్స్పోలా



ఫోటో ఎక్స్పో పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

వల్ల రాబోయే టెక్నాలజీ మారుమూల గ్రామ ప్రజలకు సులభంగా తెలుస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరు ఫోటో వీడియో గ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు సాధిక్, మోయిన్ ఖాన్, వెంకట్, పురుషోత్తం, గోవర్ధన్, బాబా ఖాన్, వాహెద్, హాజిబాయి, రియాజ్, హసన్, నందు, వంశీకృష్ణ, రాజేష్, రమేష్, బాలరాజు, ఇర్ఫాన్, శ్రీను, శ్రీకాంత్, లక్ష్మణ్, సాయి తదితరులు ఉన్నారు.

## మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

**కల్వకుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త:**తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలను నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ నెల 26,27వ తేదీల్లో నిర్వహించబడుతాయని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు భూషముని ఆంజనేయులు తెలుపుతూ కుర్మిద్ద గ్రామ పంచాయతీ ఆవరణలో కార్మికులతో కలిసి గ్రామంలో మహాసభల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ మహాసభల సందర్భంగా 10వేల మందితో భారీ బహిరంగ సభ ప్రదర్శన ఉంటుందని, సభకు సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబా, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ ఆండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గణపతిరెడ్డి, సీఐటీ యూ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యక్షురాలు జయలక్ష్మిలు హాజరవుతున్నట్లు తెలిపారు. మహా సభల్లో కార్మికుల సమస్యలపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, మల్టీ పర్పస్ విధానా న్ని రద్దు చేయాలని, కార్మికులందరికి పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేస్తూ కనీస వేతనాలు రూ.25వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేష్, ఆయా గ్రామాలకార్మికులు కృష్ణయ్య, నర్సింహ్మా, సత్యమ్మ, బాలచంద్రమ్మ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

## హనుమకొండలో సీఐటీయు రాష్ట్ర 4వ మహాసభలు..

**పోస్టర్ విడుదల చేసిన సీఐటీయు జిల్లా నాయకులు...**

**అమరచింత,నవంబర్ 16 ప్రభాతవార్త:** హనుమకొండలో సీఐటీయు అనుబంధ తెలంగాన మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు నవంబర్ 18,19 తేదీలలో జరుగు గోడపత్రిక ను బుధవారం అమరచింత మున్సిపల్ కార్యక్రమం నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ పర్మనెంట్ ఉద్యోగ భద్రత దళిత బంధు, డబుల్ బెడ్ రూల్ ఇల్లు ఆంధ్రప్రదేశ్‌లో ఇస్తున్న టువంటా 21 వేతనం తెలంగాణలో కూడా ఇవ్వాలని పెరిగిన జీతాల ఏరియల్స్ ఇవ్వాలని ఈ అంశాలపై మున్సిపల్ రాష్ట్ర మహాసభల్లో రెండు రోజుల పాటు చర్చించి భవిష్యత్ కార్యాచరణ ఏర్పాటు చేసుకోవడం కోసమే హనుమకొండలో జరుగు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.బుచ్చన్న, మున్సిపల్ నాయకులు జిలానీ, సునీల్, కురుమన్న, శివ, అలిపాష, తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను విడుదల చేస్తున్న సీఐటీయు నాయకులు

## ఆలయాలాభివృద్ధికి ఐక్యత చైర్మన్ కృషి

**వెల్దండ,నవంబర్16,ప్రభాతవార్త:**నియోజకవర్గంలో దేవాలయాలాభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందం రెడ్డి కృషి చేస్తున్నారని ఫౌండేషన్ సభ్యులు సురేష్‌రెడ్డి తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయానికి ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.50వేల విరాళాన్ని ఫౌండేషన్ సభ్యులు సురేష్‌రెడ్డి ఆలయ కమిటీకి అందించారు. అదే విధంగా భైరాపూర్ గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్‌ను అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అంజయ్య, జంగయ్య, రాజుయాదవ్, ఫౌండేషన్ సభ్యులు మల్లయ్య, రమేష్‌నాయక్, కొండల్, జగన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



ఆలయాభివృద్ధికి విరాళం అందజేస్తున్న దృశ్యం

## పోస్టాఫీస్ భీమాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి:సర్పంచ్ రాంనారాయణ శెట్టి

**మదనాపురం,నవంబర్ 16 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోస్టాఫీస్ భీమాను ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మదనాపురం సర్పంచ్ వై.రాం నారాయణ శెట్టి గ్రామస్థులకు పిలుపునిచ్చారు. 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు రూ.399 చెల్లిస్తే ఒక సంవత్సరం వరకు ప్రమాద భీమా వర్తిస్తుందని ఈ ఏడాది కాలంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే రూ.10లక్షల భీమా వర్తిస్తుందని ఆయన తెలిపారు. బుధ, గురువారాల్లో ఉదయం 10గంటల నుండి మద్యాహ్నం 2గంటల వరకు ఈ పాలసీ నిచేసేందుకు పోస్టాఫీస్ అధికారులు అందుబాటులో ఉంటారని ఆసక్తి గల వారు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, ఓటీపీ కోసం ఒక ఫోన్ తీసుకొని రాగలరని ఆయన తెలిపారు.



భీమాను నమోదు చేయిస్తున్న సర్పంచ్ రాం నారాయణ

## వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మద్దూరు,నవంబర్ 16 ప్రభాతవార్త:** మద్దూరు మండల కేంద్రంలో గోర్లోనిబావి, భూనీడ్ వరి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం భూనీడ్ ఆంజనేయ స్వామి దేవాలయం దర్శించుకొని గుడి ముందు ఏర్పాటు చేసిన స్వాగత సభలో వివిధ గ్రామ పంచాయితీలు, భూనీడు, గోర్లోనిబావి, చెన్నారం, దుప్పటిగట్టు తాండా వివిధ పార్టీల నుండి 70మంది కార్యకర్తలు టీఆర్ఎస్ లోకి కండువా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు చేరుతున్న విధానం, ప్రజల అభివృద్ధి కోసం చేస్తున్న పనులు నచ్చి వివిధ పార్టీ కార్యకర్తలు స్వయంగా వారే పార్టీలోకి వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా రైతులకు కొనుగోలు సెంటర్‌లలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. వరి కొనుగోలు చేసిన రోజు నుండి 15 రోజులు లోపల రైతు ఖాతాలో నగదు జమ అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ వీరారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ జగదీష్, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు సి.వెంకటయ్య, భూనీడ్ గ్రామ సర్పంచ్ వెంకటయ్య, సలీం, వీరేష్ గౌడ్, మైపాల్ గౌడ్, తిరుపతి రెడ్డి, అదేవిధంగా మండల ఐకెపి అధికారులు, మండల టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

# వాల్మీకి బోయలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలి..

**వనపర్తి టౌన్,నవంబర్ 16 ప్రభాతవార్త:** పెబ్బేరు మండల కొత్తకోట, పెబ్బేరు మండలాల వాల్మీకుల నిరాహార దీక్ష వనపర్తిలో భాగంగా వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ ఐక్యకార్యచరణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాల్మీకి బోయలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఈ నిరాహార దీక్షకు మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా కో కన్వీనర్ జింకల కృష్ణయ్య, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, ఈ దీక్షకు మద్దతు తెలుపుతూ వారు మాట్లాడారు కేసీఆర్ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు చెల్లప్ప కమిటీని వేశారని, నేటికీ చెల్లప్ప కమిటీ నివేదికను బయటపెట్టకపోవడానికి రాష్ట్రంలోని 6లక్షల పైచిలుకు వాల్మీకి బోయలకు సమాధానం చెప్పాలని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు సీఎం కేసీఆర్ అసెంబనఈలలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించినట్లు గతంలో సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చెప్పడం జరిగిందని కానీ నేటికీ కార్యరూపం దాల్చలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వాదన ఇలా ఉంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానం మాకు రాలేదని అంటుందని ఇలా అయితే వాల్మీకి బోయలకు న్యాయం ఎప్పుడు జరుగుతుందని ఆవేవన వ్యక్తం చేశారు. 1956కు ముందు వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో ఉండేవారని రాజకీయ నాయకులు కక్ష సాధింపు వలన వాల్మీకులు బీసీలుగా గుర్తించబడి వెనుకబాటుతనానికి ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో



వాల్మీకి బోయల దీక్షకు మద్దతు తెలుపుతున్న బీజేపీ నాయకులు

వాల్మీకి బోయ ఐక్యకార్యచరణ కమిటీ నాయకులు రామ్మూర్తి నాయుడు, వేణుగోపాల్, నీలస్వామి, మండ్ల దేవన్న నాయుడు, హరిశంకర్ నాయుడు, కావలి బాలస్వామి నాయుడు, మార్క్ ఫ్రెండ్ విజయ్, ఉమ్మల్ల రాములు, గోవింద నాయుడు, వేణుగోపాల్,రవి కుమార్, గులాబీ గోవిందు, పాతపల్లి సర్పంచ్ రవి నాయుడు, ఆధ్రజ్యోతి రిపోర్టర్ రాములు, బీమన్న నాయుడు, రేగు రాములు, కుమారస్వామి, చంటి నాయుడు, మూర్తి, బీచుపల్లి నాయుడు, మనీ నాయుడు, వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వానికి చిత్తశుద్ధి వెంటనే వాల్మీకి బోయలను ఎస్టీ పునరుద్ధరణ చేయాలి..**

వనపర్తి జిల్లా కేంద్రంలో వాల్మీకి బోయ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా వాల్మీకి బోయలను ఎస్టీ పునరుద్ధరణ చేయాలని రోజు ఒక్క మండలం చొప్పున రిలే నిరాహారదీక్షలో పాల్గొనడం జరిగింది. బుధవారం దీక్షలో పెబ్బేరు పట్టణ, మండల వాల్మీకి బోయలను పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గొంతు ఎత్తడం జరిగింది. జిల్లా వాల్మీకి నాయకులు ముకుంద నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం వాల్మీకి బోయల పట్ల కాలక్షేపం చేస్తే అది వారికే తీవ్ర నష్టం కలుగుతుందని ఆరోపిస్తూ వాల్మీకి బోయలు శాంతియుతంగా ఉన్నారని చులకన చూస్తే బోయలను మరో రూపం చూడాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండలం వాల్మీకి బోయలు పెద్దఎత్తున దీక్షలో పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న వాల్మీకి బోయలు

## మిషన్ భగీరథ 6ఇంచుల ప్రత్యేక పైప్‌లైన్..

**మరో 30ఏళ్ల వరకు నీటి కొరత లేకుండా ముందు చూపు ఆలోచన పైప్‌లైన్ ల మరమ్మత్తులు:వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్**

**వనపర్తి టౌన్,నవంబర్ 16 ప్రభాతవార్త:** గత కొన్ని సంవత్సరాలుగా 30వ వార్డు విఘ్నేశ్వర కాలనీ, ఐజయ్య కాలనీ,సాయినగర్ కాలనీ ప్రజలు నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. దీనికి సంబందించి రామన్‌పాడు, మిషన్ భగీనథ పైప్‌లైన్లు లింకులు కలపకపోవడంతో ప్రజలకు తీవ్ర నీటి కొరత ఏర్పడింది . ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఆ వార్డు కౌన్సిలర్ అయిన మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లగా మున్సిపల్ అధికారులతో మాట్లాడి బుధవారం పైప్‌లైన్ల మరమ్మత్తులు చేపట్టారు. దీంతో పాటు రాజీవ్‌గృహ కల్ప, ఎస్సీ, ఎస్టీ హాస్టల్‌లో సాయినగర్ కాలనీ లో పైప్‌లైన్ లేకపోవడంతో తరుచు నీటి కొరత ఏర్పడడంతో వైస్ చైర్మెన్ మిషన్ భగీరథ అధికారులు ఈఈ, ఎస్ఈలతో మాట్లాడి 6 ఇంచుల స్పెషల్ లైన్ కొత్తగా వేయాలని అధికారులను కోరగా వెంటనే స్పందించిన అధికారులు పనులు ప్రారంభించినట్లు మున్సిపల్ వైస్ వాకిటి శ్రీధర్ తెలిపారు. ఈ 6 ఇంచుల పైప్‌లైన్ వేయడం వలన భవిష్యత్ లో మరో 30ఏళ్ల నీటి కొరత రాకుండా ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగాకాలనీ వాసులు మున్సిపల్ వైస్ చైర్మెన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట సురేందర్ గౌడ్, కృష్ణయ్య, చక్రి, రాజేష్, శివాజీ, కొండన్న, మున్సిపలన సిబ్బంది మన్యం, వసంత్, వినోద్, రాము కాలనీ వాసులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ మరమ్మత్తులు పరిశీలిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్

## మహాసభలను విజయవంతం చేయండి..

**అమరచింత,నవంబర్ 16 ప్రభాతవార్త:** అమరచింత మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఎఐకెఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కోశాధికారి బి.వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర మహాసభ నవంబర్ 27,28,29 తేదీల్లో నల్గొండ జిల్లా కేంద్రంలో జరగనున్నాయి, అఖిలభారత కిసాన్ సభ ఎఐకెఎస్ జాతీయ మహాసభలు కేరళ రాష్ట్రంలో త్రిశూర్ ప్రాంతంలో డిసెంబర్ 13,14,15,16 తేదీలలో జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈ మహాసభల సూచికంగా జెండా ఆవిష్కరణలు చేయడం జరిగిందని అన్నారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయ రంగాన్నంత కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు చేస్తున్నారు అందులో భాగంగానే రైతు వ్యతిరేక చట్టాలు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢీల్లీలో పెద్దఎత్తున పోరాటాలు చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాలను వెనక్కి తీసుకోవడం జరిగిందని అన్నారు. కాబట్టి ఈ తరుణంలో జరుగుతున్న మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావడానికి ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు నరసింమ, కృష్ణయ్య, నెర్రి శ్రీను, పత్తి కృష్ణ, వెంకటేష్, అంజి, రాజు, ప్రజా నాట్యమండలి నాయకులు పి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎఐకెఎస్ జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

## నిరుపేద కుటుంబానికి అండగా ధ్యాప నిఖిల్‌రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**ఊర్కొండ, నవంబర్ 16, ప్రభాతవార్త:**ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి వడ్డెర జంగమ్మ(60) మంగళవారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన. ఊర్కొండపేట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జన నేత, పేదల పెన్నిధి ధ్యాప నిచల్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని జడ్చర్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి షహబాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు మనోహర్‌రెడ్డిలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఎవ్వరికి ఎలాంటి ఏ ఆపద వచ్చిన వెంటనే స్పందించి తక్షణ ఆర్థిక సహాయం అందజేసే గొప్ప నాయకుడు నిచల్‌రెడ్డి అని పేర్కొన్నారు. తనను నమ్ముకున్న వారికి ఎల్లప్పుడు అండగా ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చిన పెద్ద కుమారుడిలా, పెద్ద అన్నలా అండగా నిలబడి ఆదుకుంటున్న నిచల్‌రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదువులు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులు, రవి, ఖైసర్, ఆమెర్, అబీబ్, మధు, అశోక్, రమేష్, ఇంతియాజ్, షాకేర్, అమ్ము, మాసూమ్, మమబూబ్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

## మొబైల్ అప్లికేషన్ సేవలపై మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి శిక్షణ

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తయారు చేయబడిన ఎన్‌హెచ్‌టీఎస్ మొబైల్ అప్లికేషన్ సేవిలపై రెండు రోజుల పాటు నూతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. 2022 సంవత్సరంలో ఎంపిక చేయబడిన అంగన్వాడీ కార్యకర్తలకు, పర్యవేక్షకులకు సీడీపీఓ లకు, పోషణ అభియాన్ సిబ్బందికి మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు జిల్లా కోఆర్డినేటర్ నరేందర్ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రోజువారీ లబ్దిదారుల హాజరు పోషకాహార పంపిణీ నిల్వ ఆరోగ్య తనిఖీలు, బరువు తూచడం, పిల్లల పోషణ స్థాయి, హాజరు ద్వారా ఆహార ఖర్చు, నిల్వ, నెలసరి నివేదికలు యాప్ ద్వారా తయారు చేయాలని దీనిలో భాగంగా ఎన్‌హెచ్‌పీఎస్ మొబైల్ లో ఆటోమెటిక్ గా నెలవారీ నివేదికలు తయారు చేయడానికి వీలు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి బీపీ పుష్పలత, సీడీపీఓ లు తదితరులు ఉన్నారు.



శిక్షణ పూర్తి చేసుకున్న, అంగన్వాడీ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది



యువకులతో సమావేశం నిర్వహిస్తున్న చీమర్ల అర్జున్‌రెడ్డి

## గ్రామ గ్రామాన వైసీపీని పటిష్ట పరుస్తాం...

**వెల్దండ, నవంబర్ 16, ప్రభాతవార్త:**గ్రామ గ్రామాన వైసీపీ పార్టీని బలోపేతం చేస్తామని నియోజకవర్గ కోఆర్డినేటర్ చీమర్ల అర్జున్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో గ్రామ యువకులతో చీమర్ల అర్జున్‌రెడ్డి సమావేశం నిర్వహించి వైఎస్ఆర్‌టీపీ అధినేత్రి షర్మిల ఆధ్వర్యంలో పార్టీ బలోపేతమవుతుందని, ప్రతి ఒక్కరు వైఎస్ఆర్‌టీపీలో కలిసి కట్టుగా పనిచేసి పార్టీ పటిష్టకు కృషి చేయాలన్నారు.

## తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం..



తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సమావేశంలో పాల్గొన్న ముదిరాజ్‌లు

**మల్దకల్,నవంబర్ 16 ప్రభాతవార్త:** మల్దకల్ మండల కమిటీ ఏర్పాటు తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం మల్దకల్ మండల అధ్యక్షులుగా గొబ్బూరు దేవన్న, ప్రధాన కార్యదర్శిగా పెద్ద కిష్టన్న, మండల యువత అధ్యక్షునిగ మల్లెందొడ్డి రాజేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు కబీర్‌దాస్ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.జనార్దన్,గద్వాల్ తాలూకా అధ్యక్షుడు టీఎన్ఆర్ జగదీష్, తాలూకా ప్రధాన కార్యదర్శి దడవాయి నరసింహులు, జిల్లా కోశాధికారిగా ఆర్డీఓ టి.శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు జి.శ్రీనివాసులు, జిల్లా యువత అధ్యక్షుడు టి.పాండు, గద్వాల మండల అధ్యక్షుడు లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి జయసింహ, కెకె వెంకట్, గోకారి, రామాంజనేయులు, కృష్ణ, ఎల్కూరి బుచ్చన్న, విఠలాపు రం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల తాలూకా అధ్యక్షుడు టీఎన్ఆర్ జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించడింది.

## ఈనెల 21న సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో కందిపప్పు వేలం..

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 16 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆహార భద్రత కార్డు లబ్దిదారులకు కోవిడ్-19 కరోనా వైరస్ వ్యాప్తి సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. వీటిలో మిగిలిన కందిపప్పును ఈనెల 21వ తేదీ సాయంత్రం 4గంటలకు వేలం పాట వేయుటకు నిర్ణయించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందిపప్పు 299.55 క్వింటాలు వేలం పాటలో పాల్గొనదలచిన వారు వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం వనపర్తిలో సంప్రదించగలరని ఆయప సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబర్ 16, ప్రభాతవార్త:**కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన వృద్ధుడు గోరెమియా మృతి చెందడంతో బుధవారం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంతిరెడ్డి, మాజీ సర్పంచ్ పరుశరాములు, మాలిక్, శ్రీనివాస్‌గౌడ్, రామస్వామి, సలీం, షబ్బీర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, హసన్ తదితరులు ఉన్నారు.

## తెరాస పార్టీలో చేరికలు..



తెరాసలో చేరుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

**కేటిదొడ్డి,నవంబర్ 16 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు గ్రామానికి చెందిన తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ సంజీవులు ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఇర్కిపాడు గ్రామానికి చెందిన తెలుగు ముదిరాజ్ సంఘం నాయకులు జనార్దన్, శేఖర్, జిగులప్ప, చంద్రప్ప, హనుమంతు, హుస్సేన్, రాముడు, సత్తెప్ప, ఆంజనేయులు వీరితోపాటు 30మందికి పైగా ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి, భగవంతు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సంక్షేమ పథకాల అమలుపై చేనేత కార్మికులకు అవగాహన సదస్సు...

**అమరచింత,నవంబర్ 16 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలోని అమరచింత, కొత్తకోట మండలాల పరిధిలోని చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు మాస్టర్ వీవర్స్‌లకు, చేనేత కార్మికులకు అమరచింత గ్రామంలోని మర్కండేయ దేవాలయం దగ్గర శిక్షణ ఉంటుందని చేనేత, జౌలీశాఖ సహాయ సంచాలకులు గోవిందయ్య ఒక ప్రకటనలో తెలిపారు. చేనేత జౌలీశాక ఆధ్వర్యంలో అమలు అవుతున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని ఉదయం 10గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

